
దెయ్యాలతో దెబ్బలాట
అడపా చిరంజీవి

# దెయ్యాలతో దెబ్బలాట

రచన

**అడపా చిరంజీవి**
9989043117

రచయిత చిరునామా:
అడపా చిరంజీవి
302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం.4,
ఎల్.ఐ.సి.కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,
హైదరాబాద్-73.

e-book (kinige.com): March, 2014

© సర్వ హక్కులు రచయితవి

కవర్ డిజైన్: యం. స్వామినాథ్
9246565264

బుక్ వర్క్: హరిప్రసాద్

వెల: రూ.70/-

శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్
203, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం.4,
ఎల్.ఐ.సి.కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్టు,
హైదరాబాద్-73.

# అడపా చిరంజీవి

## రచనలు

1. **గాలిబంగ్లా**

   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ.2,500/- గెలుపొందిన నవల)

2. **ట్రంప్‌కార్డ్**

3. **మృత్యు సింహాసనం**

   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ.2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల)

4. **హవేలి**

   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)

5. **మృతసంజీవిని**

   (ఉదయం దినపత్రిక సీరియల్)

6. **యమడేంజర్**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

7. **ఆఖరి క్షణం**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

8. **మరణ ముహూర్తం**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

9. **ప్రేమపోరాటం**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

10. నిశాచరుడు
11. రాబందుల రాజ్యం
12. సహస్రాక్షుడు
13. మరణ సరిహద్దు
14. దోషి
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్లు
17. యమధర్మం
18. కింజోలి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. కపాల దుర్గం

    (చిన్నారి లోకం మాసపత్రిక సీరియల్)

23. మేరానామ్ జోకర్

    (హాస్యకథామణిహారం)

24. వనరాణితో రేరాజు

    (శృంగార కథామంజరి)

25. ఈ కథకు ముగింపు లేదు

    (కరుణ రస కథామాలిక)

26. దెయ్యాలతో దెబ్బలాట

    (భయానక రస కథాజగత్తు)

# దెయ్యాలతో దెబ్బలాట

## హారర్ & డిటెక్టివ్ కథల పట్టిక


1. కాళరాత్రి 9

(అమావాస్య మాసపత్రిక జనవరి 2012)

2. మోహిని 31

(నవ్య వారపత్రిక 23.7.2008)

3. కిటికీ 45

4. మౌనసాక్షి 56

5. అతడే హంతకుడు! 65

(ఆదివారం ఆంధ్రభూమి 24.5.2009)

6. పట్టించిన పతాకం 76

(తేజ వారపత్రిక 29.9.2006)

7. చీకటి పడితే ప్రమాదం 85

(అమావాస్య మాసపత్రిక)

# కాళరాత్రి

"రామరాజుపాలెం ఇంకా ఎంత దూరం?'' కండక్టర్‌ని అడిగాడు కార్తికేయ.

ఎగుడు దిగుళ్లలో పడి ఎత్తికుదేస్తున్న బస్సులో ప్రయాణీకులంతా పూనకం వచ్చినట్టు వూగిపోతున్నారు. ఎంతో అలవాటు వుండటం వల్ల కాస్త కుదురుగా నిలబడి వున్న కండక్టర్ అతడి వైపు ఎగాదిగా చూశాడు.

"ఎవడయ్యా ఇలాంటి సమయంలో రామరాజుపాలెం వెళ్లమని మీకు సలహా ఇచ్చిన పెద్దమనిషి?''

కండక్టర్ ప్రశ్నకు వెంటనే ఏం సమాధానం చెప్పాలో కార్తికేయకి తెలియలేదు. ఆ పక్క సీటులో కూర్చున్న అతడి మిత్రులు సుకుమార్, సందీప్, అభిశాంత్‌లు అయోమయంగా చూశారు.

"మీరనేదేమిటో మాకు అర్థం కాలేదు'' అన్నాడు కార్తికేయ.

"ప్రాణాల మీద ఆశ వున్నవాడెవ్వడూ ఈ సమయంలో రామరాజు పాలెం వెళదామని కలలో కూడా అనుకోడు'' కండక్టర్ చెప్పింది విని, టైము చూశాడు సుకుమార్.

సమయం ఏడు గంటలు కావస్తోంది.

అప్పుడే కనుచీకట్లు ముసురుకుంటున్నాయి.

కండక్టర్ మాటతో ఆ నలుగురిలోను ఏదో తెలీని బెరుకు బయలుదేరింది.

"ఆ ఊరు వెళ్లడం అంత ప్రమాదమా?" అడిగాడు సందీప్.

"అందుకే సాయంత్రం వేళ ఏ బస్సూ ఆ ఊళ్లోకి వెళ్లదు..." అని కండక్టర్ మాట ముగించే లోపల బస్సుకి సడన్ బ్రేక్ పడింది.

"దిగండి...దిగండి. ఈ సమయంలో వేం మిమ్మల్ని దింపేది ఇక్కడివరకే. ఇటునుంచి ఇటు మేం కొత్తకోటకి వెళ్లిపోతాం. ఇప్పటికైనా నా మాట విని, మీ ప్రయాణం మానుకోండి" అని కండక్టర్ చెప్పగానే సుకుమార్ ముఖంలో రంగులు మారాయి.

"ఎందుకొచ్చిన గొడవ. ఈ కండక్టర్ చాలా మంచోడు కాబట్టి అంతలా చెబుతున్నాడు. వెనక్కి వెళ్లిపోదామా కార్తీక్" అని సుకుమార్ అడిగేసరికి కార్తికేయ కోపంగా చూశాడు.

"ఇంతదూరం కష్టపడి వచ్చింది వెనక్కి వెళ్లిపోడానికి కాదు."

"మీ ఖర్మ..బస్సు దిగండి" అంటూ డోర్ తెరిచాడు కండక్టర్.

"రామరాజుపాలెంకి దారెటు?" అడిగాడు కార్తికేయ.

"అదుగో, ఆ పుంతదారెంట పొండి...బతికి బాగుంటే రామరాజుపాలెం చేరతారు" అంటూ పెద్ద శబ్దమయ్యేలా డోర్ వేసుకున్నాడు కండక్టర్.

బస్సు లేపిన దుమ్ములోంచి దారి చూసుకుంటూ ముందుకు సాగారా మిత్రబృందం.

వెన్నెల పుచ్చపువ్వులా కాస్తోంది.

పుంతదారిలో ఊగుతున్న చెట్ల నీడల్ని చూడాలంటే సుకుమార్‌కి చాలా భయంగా వుంది. నాలుగడుగులు నడిచాడో లేదో వాళ్ల మధ్యలోకొచ్చి చేరాడు. కార్తికేయ నవ్వుకుని, సుకుమార్ భుజం తట్టాడు. అతడి భయం

పోగొట్టడానికి సందీప్, అభిశాంత్‌లు జోకులేస్తున్నారు.

ఆ పుంతదారి గూడ్సు రైలులా పొడుగ్గా వుంది. కనుమ ప్రాంతం లోంచి వెళుతున్న భావన కలుగుతున్నది. ఆ దారికి చివర ఎక్కడుందో తెలీడం లేదు. ఎంత నడిచినా ఇంకా కనిపిస్తూనే వుంది. దానికి అంతూ దరీ లేనట్టుగా అగాథాల్లోకి, భూమి పొరల్లోకి తీసుకుపోతున్నట్టుగా వుంది.

అంత ధైర్యవంతుడూ అయిన కార్తికేయ వెన్నులోంచి ఏదో పాకినట్టయి అతడి ఒళ్లు ఒక్కసారిగా జలదరించింది.

"కార్తీక్...నాకేదో భయంగా వుందిరా! ఇలాంటి సమయాల్లో దెయ్యాలు, భూతాలు దారి తప్పించి, ఎక్కడెక్కడికో తిప్పుతూ వుంటాయని మా తాత చెప్పేడురా! మనం వెనక్కి వెళ్లిపోదామా?" అడిగాడు సుకుమార్.

"వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదు. పెద్ద ధైర్యవంతుడిలా మాతో బయలుదేరావ్! ఇప్పుడు మాకు పిరికి మందు పోయకు" అన్నాడు కార్తికేయ దృఢ చిత్తంతో.

"అవునురా...రామరాజుపాలెంలో వున్న ఆ భవనంలో దెయ్యాల గోల ఏమిటో తేల్చుకోవాలని బయలుదేరాం. ఇప్పుడు వెనుదిరిగితే మన మగతనానికి అర్థం లేదు" అన్నాడు అభిశాంత్.

"ఎవరైనా చూస్తే నవ్వుతారు, కాస్త ధైర్యం తెచ్చుకోరా!" అని సందీప్ అనేసరికి మిగతా ఇద్దరూ నవ్వారు.

"ఏం ధైర్యంరా...పెద్ద ధీరుడిలా పోజిచ్చి మీ చేతుల్లో చెయ్యి కలిపాను. ఆ ధైర్యమంతా ఇప్పుడేమైపోయిందో నాకు అర్థం కావడం లేదురా!" అంటూ దిగాలుగా ముఖం వేలాడేశాడు సుకుమార్.

"ఆంజనేయస్వామిని తల్చుకో, ధైర్యం కిలోలకొద్దీ వస్తుంది" నవ్వును అదిమిపెట్టుకున్నాడు సందీప్.

కీచురాళ్ల రొదలోంచి కప్పల బెకబెకలు ఆగి ఆగి వినిపిస్తున్నాయి.

గతుకులు పెద్దగా లేకుండా దారి సాఫీగానే వుంది.

వెనుకనుంచి జుయ్యిమని వీస్తున్న గాలి అకస్మాత్తుగా వీపుని గట్టిగా చరుస్తోంది. అలాంటి సమయాల్లో ఎంతటి ధైర్యవంతుడికైనా భయం అంటే ఏమిటో తెలుస్తుంది.

వాళ్ళు మాట్లాడుకుంటూ వుండగానే ఆ దారి అక్కడితో అంతమైపోయింది.

ఎదురుగా వెన్నెల వెలుగులో... రివ్వున లేస్తున్న మంటల్లోంచి దిగ్గున లేచిందో శవం.

అది చూసి "బాబోయ్ దెయ్యం..." అని అరిచాడు సుకుమార్.

"సరిగ్గా చూడు, అది దెయ్యం కాదు. కాలుతున్న శవం" అంటూ సుకుమార్ భుజాన్ని గట్టిగా పట్టుకున్నాడు కార్తికేయ.

"ఇది స్మశానమా!" అంటూ భయంగా చూశాడు.

"చీకటి పడేసరికి, సగం కాలిన శవాన్ని వదిలేసి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయినట్టున్నారు!" అన్నాడు కార్తికేయ.

"అవును. ప్రాణాల మీద తీపి ఎవరికుండదు?" అన్నాడు సుకుమార్.

సమాధుల మధ్యనుంచి ముందుకు సాగారా సాహసికులు.

వాళ్ళు నలుగురూ ఇంటర్ మీడియేట్ నుంచీ మంచి స్నేహితులు. వాళ్లలో సందీప్ ఒక్కడే కోటీశ్వరుడి కొడుకు. మిగతావారివి మధ్యతరగతి జీవితాలే. వారిలో కార్తికేయ ధైర్యంలోనే కాదు, చదువులోనూ ఫస్టే. చదువులో వెనకబడిన మిగతా ముగ్గురికీ ఖాళీ సమయంలో ట్యూషన్ చెప్పేవాడు. ఆ విధంగా వాళ్ళు డిగ్రీ పూర్తిచేశారు.

యం.బి.ఎ.లో చేరిన వాళ్లకి వున్న ఒకే ఒక్క అభిరుచి ఏమిటంటే, సాహస కార్యాలు చేయాలని. ఏదో గొప్ప కార్యం చేసి అందరిచేతా శభాష్

అనిపించుకోవాలని. వాళ్లతోపాటు ఆ కోరిక పెరుగుతూనే వచ్చింది. చివరికి అనుకోకుండా వాళ్ల వీరత్వాన్ని ప్రదర్శించే ఒక మంచి అవకాశం వచ్చింది. రామరాజుపాలెంలో వున్న ఓ జమీందారు భవనంలో దెయ్యాలు తిరుగుతున్నాయని, పాడుబడిన భవంతిని సమీపించినవాళ్లు బతికి బట్టకట్టలేదని, దానిలోకి వెళ్లినవాళ్లు తిరిగి బయటకు రాలేదని సుదీర్ఘ కథనంతో ఓ పత్రికా విలేకరి ఒక వ్యాసం రాశాడు.

అది చదివిన ఆ మిత్రబృందానికి ఆనందాశ్చర్యాలు ముప్పిరిగొన్నాయి. ఎలాగైనా సరే ఆ భవనంలోకి ప్రవేశించి, అక్కడ దెయ్యాలు వున్నాయో లేదో తెలుసుకోవాలని జిజ్ఞాస పుట్టింది. స్వతహాగా భయస్థుడైన సుకుమార్ కూడా ఈ ప్రయాణానికి సిద్ధపడ్డాడంటే, సాహస కార్యాలపట్ల అతడి మక్కువ ఎంతో తెలుస్తూనే వుంది.

సమాధులు ఎప్పుడు అంతమయ్యాయో తెలీదు, వాళ్ల అడుగులు ముందుకు పడ్డాయి. కనుచూపు దూరంలో ఇళ్లు, దీపాలు కనిపిస్తున్నాయి.

నడక వేగం పెంచారు వాళ్లు.

వాతావరణం కాస్త చలిగానే వుంది.

ఎదురుగా కొబ్బరాకులతో వేసిన చిన్న టీ దుకాణం ముందు నలుగురైదుగురు నిలబడి టీ తాగుతున్నారు. మరో ఇద్దరు చెక్కబల్ల మీద కూర్చుని చుట్ట పొగ లాగుతూ స్వర్గానికి బెత్తెడు దూరంలోకి వెళ్లిపోయారు.

తన భుజాన వున్న బ్యాగ్ తీసి మరో బల్ల మీద పెట్టి, కూర్చున్నాడు అభిశాంత్. బ్యాగ్ ఓపెన్ చేసి అరటిపళ్లు, కేకులు తన మిత్రులకు అందించి, తనో కేకు ముక్క తినసాగాడు. ఎక్కడినుంచో సడెన్‌గా వూడిపడి, మాటా పలుకు లేకుండా తినుబండారాలు ఆరగిస్తున్న వాళ్లవైపు నోళ్లు వెళ్లబెట్టి చూశారా రైతులు.

తినడం పూర్తయ్యాక టీ ఆర్డర్ చేశాడు సుకుమార్.

పొగలు గక్కుతున్న టీ తాగుతున్న వాళ్లనలా చూస్తూ ఇక ఆగలేక అడిగాడు, పొగపీల్చడం ఆపేసిన ఓ రైతు "ఏ ఊరు బాబూ మందీ?"

"పెద్దపట్నం నుంచి వస్తున్నామండి" మర్యాదగా చెప్పాడు కార్తికేయ.

"ఓ అలాగా...ఏం పని మీద వచ్చినారు బాబూ?"

"రామాజుపాలెం ఇదేనా?" అడిగాడు సందీప్. ఆ రైతు అవునన్నట్టు తల వూపాడు.

"జమీందార్ రామరాజుగారి బంగ్లాలోకి వెళ్లి, ఈ రాత్రంతా గడపాలని వచ్చాం" కార్తికేయ మాట గొంతు దాటి రాగానే, ఆ రైతు నోట్లో వున్న చుట్ట కింద పడిపోయింది.

"ఎట్టా...! రాజుగారి పెద్దమేడలోకి ఎల్లి పేణాలతో బతికేద్దావనే! ఏంది బాబూ నువ్వు చెప్పేది? అక్కడికెళ్తే ఏం జరుగుద్దో అసలు మీకు తెలుసా అంట?" వాళ్ల వైపు విచిత్రంగా చూశాడు రైతు.

"అంతా తెలిసే వచ్చాం తాతా!" అన్నాడు అభిశాంత్.

"ఏం తెలుసయ్యా బాబూ... జమీందారుగారి బంగ్లాలోకి పోయినోళ్లు ఇప్పటికెంతోమంది దిక్కూమొక్కూ లేకుండా చచ్చారు. ఇంకెంతోమంది ఏమైపోనారో తెలీదు. అనుభవంతో పండిపోయిన ముసలోణ్ణి చెబుతున్నా ఇనుకోండి. ఈ రేతిరికాడ మా ఇంట నుండి పొద్దుగాలే బస్సెక్కి మీ ఇళ్లకు పొండి బాబూ! ఏ అమ్మ కన్నబిడ్డలో... ఆ అమ్మల్ని ఉసురు పెట్టకండి నాయనా!" అంటూ ప్రాధేయపూర్వకంగా చెప్పాడు రైతు.

"క్షమించు తాతా! అన్నీ తెలిసే వచ్చాం. ఆ భవంతిలో జరుగుతున్నదేమిటో తెలుసుకునేవరకు మేం ఇక్కడినుంచి కదిలేది లేదు" చెప్పాడు కార్తికేయ.

వాళ్ల సంభాషణ వింటూ మిగతా రైతులు నోళ్లు వెళ్లబట్టి చూస్తున్నారు.

ఒకడైతే ఇక ఉండబట్టలేక అన్నాడు. "పోగాలం దాపురించినప్పుడు ఎవరెన్ని చెప్పినా తలకెక్కదు మావా!"

"నువ్వు నోరు ముయ్యోహ! పిల్లగాళ్లు వాళ్లకేం తెలుత్తుంది, మనం నచ్చజెప్పాలగానీ..." వరస కలిపినోడి మీద కస్సుమనేసరికి వాడిక నోరు మెదపకుండా తనలో తానే గొణుక్కున్నాడు.

"మీరు మాకు చెప్పవలసింది ఒక్కటే... రాజుగారి బంగళాకి దారెటో చెప్పండి" అని అడిగాడు కార్తికేయ.

మరింకేమీ మాట్లాడలేదు ఆ తాత. ఊరికి దూరంగా మెట్టలాంటి ప్రదేశంలో కట్టబడిన బంగ్లా వైపు తన చూపుడువేలుని సారించాడా వృద్ధుడు.

ఆ రైతుకి కృతజ్ఞతలు చెప్పి ముందుకు కదిలారు వాళ్లు.

దూరం నుంచి బొమ్మరిల్లులా కనిపిస్తున్న ఆ భవంతి, దగ్గరకొచ్చేకొద్దీ ఒక కోటలా పెరుగుతూ వచ్చింది. ఆ రాత్రి సమయంలో ఆ బంగ్లాని సమీపించేకొద్దీ వాళ్లలో తెలీని భయమేదో అదే పనిగా హెచ్చరించడం ప్రారంభించింది.

ఆ బంగ్లా చుట్టూ ఆవరించి వున్న చెట్లు చీకటిదెయ్యాల్లా కనిపిస్తున్నాయి.

చుట్టూ నిశ్శబ్దమైన ఆ వాతావరణంలో బ్రహ్మరాక్షసిలా కనిపిస్తున్న శిథిల భవనాన్ని చూసేసరికి సుకుమార్‌కి అంత చలిలోనూ చెమట్లు పట్టేశాయి. వెనక్కి తిరిగి పారిపోదామా అనిపించింది. ఒక్కడూ వెళ్లలేక ఫ్రెండ్స్ మధ్యలోకి దూరి మెల్లగా నడవసాగాడు.

ఆ నలుగురూ సింహద్వారం దగ్గరకొచ్చి ఆగారు.

పదడుగుల ఎత్తున వున్న ఆ ద్వారం తలుపులు కిర్రుమని చప్పుడు చేస్తూ తెరుచుకున్నాయి.

వాళ్ల పై ప్రాణాలు పైనే పోయాయి. కాస్త ధైర్యంగా వున్నవాడు కార్తికేయ ఒక్కడే! తన స్నేహితులకి సైగ చేసి ముందడుగు వేశాడు అతడు.

వాళ్లు నలుగురూ సింహద్వారం దాటిన వెనువెంటనే ఆ తలుపులు రెండూ భళ్లుమని మూసుకున్నాయి. ఆ క్షణం నుంచే తమ సెల్‌ఫోన్లు స్విచ్ ఆఫ్ అయిపోయాయని గ్రహించారు వాళ్లు.

సరిగ్గా అదే సమయంలో ఆకాశం ఉరిమింది. మెరుపులు మెరిశాయి.

ఎక్కడో పిడుగు పడింది.

సుకుమార్ గజగజ వణికిపోయాడు.

మిగతా ముగ్గురూ బింకం ప్రదర్శిస్తున్నా వాళ్లకీ భయంగానే వుంది.

నిశ్శబ్దం ఒక్కటే కాదు, మనిషిని చీకటి కూడా భయపెడుతుంది. భయం అనే పదాన్ని పదే పదే మననం చేసుకుంటే చీకటే కాదు, వెలుతురు కూడా భయపెడుతుంది.

ఆ చీకట్లో ఊపిరి అందనట్టుగా ఉక్కిరిబిక్కిరి అయ్యారు వాళ్లు.

అభిశాంత్ వెంటనే బ్యాగ్‌లోంచి టార్చి తీసి వెలిగించే లోపు అక్కడంతా దేదీప్యమానంగా వెలుతురు పరుచుకుంది. ఒకదాని వెంబడి ఒకటిగా ప్రతి గదిలోనూ లైట్లు వెలిగాయి.

అది విశాలమైన హాలు.

ఎక్కడ చూసినా బూజులు, సాలెగూళ్లు, విరిగిపోయి పక్కలకు వొరిగిపోయిన అతి ఖరీదైన ఫర్నీచర్. గోడలకు వేలాడుతూ బూజు పట్టిన జమీందారు రామరాజుగారి వంశస్థుల చిత్రపటాలు రంగులు వెలిసిపోయాయి.

“వెనక్కి వెళ్లిపోతే బాగుంటుందేమో!” సుకుమార్ నోటి వెంట ఆ మాట వచ్చిందో లేదో, అప్పటి వరకు తెరుచుకుని వున్న బయటి ద్వారాలన్నీ

ఒక్కొక్కటిగా శబ్దం చేస్తూ భళ్లు భళ్లున మూసుకుపోయాయి.

అది చూసిన సుకుమార్ ధైర్యం కాస్తా దిగజారిపోయింది. నోట మాట రాక శిలాప్రతిమలా బిగుసుకుపోయాడు. అతడు వణుకుతున్న తీరు మిగతావాళ్లకి తెలుస్తూనే వుంది.

అతి కష్టం మీద తనని తాను కంట్రోల్ చేసుకుని గుడ్లప్పగించి చూస్తున్నాడు సుకుమార్.

అంతటా నిశ్శబ్దం.

ఆ నిశ్శబ్దం లోంచి ఎలాంటి సంఘటనను ఎదుర్కోవలసి వస్తుందోననే భయంతో వాళ్ల అడుగులు ముందుకు పడటం లేదు.

సరిగ్గా అదే సమయంలో ఆ శిథిల భవనం బయట కుండపోతగా వర్షం మొదలయింది. ఉరుములు మెరుపులతో నింగీ నేలను ఏకం చేస్తూ కురుస్తోంది కుంభవృష్టి.

తెరిచి వున్న కిటికీలు దబదబమని కొట్టుకుంటున్నాయి. కిటికీ కర్టెన్లు గాలి వేగానికి ఉండచుట్టుకుపోతున్నాయి.

అదే క్షణంలో ఎక్కడో పిడుగు పడింది.

ఆ హాలు మధ్యభాగంలో కొంతమేర ఆవరించి వున్న విశాలమైన మేడమెట్ల మీద ఏదో చప్పుడయ్యేసరికి వాళ్లు నలుగురూ అటు చూశారు.

ఆ మేడ వరండాలోంచి గాభరాగా పరుగులు తీస్తూ వచ్చిన ఓ వ్యక్తి గబగబా మెట్లు దిగుతున్నాడు. సరిగ్గా అప్పుడే తళతళ మెరిసే ఓ ఖడ్గం గాలిలో ప్రత్యక్షమైంది. అతడి తలను తెగనరికి మెరుపులా అదృశ్యమైంది.

ఆ దృశ్యం భయానకం.

కెవ్వుమని భీకరంగా అరిచిన ఆ వ్యక్తి తల మేడ మెట్ల మీంచి బంతిలా దొర్లుకుంటూ కిందకి వచ్చేసింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2610**

* * *